ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 07.10.2026 సమయం:18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. డిగ్రీ పొందడం విద్యాభ్యాసానికి ముగింపు కాదని, బాధ్యతాయుతమైన కొత్త జీవితానికి నాంది అని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ 27వ స్నాతకోత్సవంలో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు.
2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగిందని బీజేపీ రాజ్యసభ సభ్యుడు, పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డా. కె. లక్ష్మణ్ చెప్పారు.
3. యాదాద్రి విద్యుత్ కేంద్రానికి బొగ్గు సరఫరాపై గత ప్రభుత్వం చేసుకున్న మూడు ఒప్పందాల్లో ఏదీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారు.
4. వీబీ–జీ రామ్ జీ పథకం అమలు ప్రారంభమైన తర్వాత రాష్ట్రంలో ఎన్నడూ లేనంతగా నిన్న ఒక్కరోజే రికార్డు స్థాయిలో 2లక్షల 54వేల 812 మంది కూలీలు పనులకు హాజరయ్యారు.

---------------------------------

**గవర్నర్ స్నాతకోత్సవం**

డిగ్రీ పొందడం విద్యాభ్యాసానికి ముగింపు కాదని, బాధ్యతాయుతమైన కొత్త జీవితానికి నాంది అని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ 27వ స్నాతకోత్సవంలో ఛాన్సలర్ హోదాలో ఆయన బుధవారం ప్రసంగించారు. డిగ్రీతో పాటు నైపుణ్యాలు, సేవాభావం పెంపొందించుకుని వికసిత్ భారత్ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువతను మాదకద్రవ్యాలకు దూరంగా

ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ స్నాతకోత్సవంలో 36వేల 145 మందికి పట్టాలు, 38 మందికి స్వర్ణ పతకాలు ప్రదానం చేశారు. 27 మంది ఖైదీలు డిగ్రీలు అందుకున్నారు. దర్శకుడు బి. నర్సింగ్‌రావుకు గౌరవ డాక్టరేట్ ఇచ్చారు.

**డెస్క్**

----------------------------------

**లక్ష్మణ్**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగిందని బీజేపీ రాజ్యసభ సభ్యుడు, పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డా. కె. లక్ష్మణ్ అన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యసాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. హైదరాబాద్ చందానగర్‌లోని క్రిస్టల్ గార్డెన్స్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు జరిగిన సేవాజ్యోతి యాత్రలో ఆయన పాల్గొన్నారు.

**డెస్క్**

------------------------------------

**యాదాద్రి భట్టి**

యాదాద్రి విద్యుత్ కేంద్రానికి బొగ్గు సరఫరాపై గత ప్రభుత్వం చేసుకున్న మూడు ఒప్పందాల్లో ఏదీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. 2016లో సింగరేణి నుంచి 7 మిలియన్ టన్నులు, దిగుమతి ద్వారా 7 మిలియన్ టన్నులని ఒప్పందాలు చేసుకుని, 2022లో మొత్తం 14 మిలియన్ టన్నులూ సింగరేణి ఇస్తుందంటూ మార్చారని ఆయన తెలిపారు. సింగరేణి G-9 ఉత్పత్తి సామర్థ్యం 1.71 మిలియన్ టన్నులే కాగా, బొగ్గు లేకుండా ప్లాంట్ ఎలా నడుస్తుందని భట్టి విక్రమార్క ప్రశ్నించారు. పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేశారో చెప్పకుండా, ప్రతిపక్షంలో ఉన్నామని ఏదిపడితే అది మాట్లాడటం సరికాదని అన్నారు. గత ప్రభుత్వం 2014–2024 మధ్య 14 బొగ్గు బ్లాకులను మూసేసి, కొత్త బ్లాకుల వేలంలో సింగరేణిని పాల్గొననివ్వలేదని, దీంతో 15 మిలియన్ టన్నుల ఉత్పత్తి తగ్గిందని ఆయన అన్నారు.

**డెస్క్**

-----------------------------------

**సీతక్క**

ఉపాధి హామీ పనులకు హాజరవుతున్న కూలీల సంఖ్య గత ఐదేళ్లలో ఎన్నడూ లేనంతగా అక్టోబర్‌లో రికార్డు స్థాయికి చేరింది. మంగళవారం ఒక్కరోజే 2లక్షల 54వేల 812 మంది కూలీలు పనులకు హాజరయ్యారు. వీబీ–జీ రామ్ జీ అమలు ప్రారంభమైన తర్వాత రాష్ట్రంలో నమోదైన అత్యధిక రోజువారీ హాజరు ఇదే. 2025 అక్టోబర్‌లో రోజుకు సగటున 24వేల 750 మంది హాజరవగా, ఈ ఏడాది అక్టోబర్‌లో ఆ సంఖ్య 2.16 లక్షలకు చేరింది. ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయ పనులు తగ్గుతున్న నేపథ్యంలో, పని కోరే ప్రతి కుటుంబానికి త్వరగా పని కల్పించాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. కొత్తగా కోరే వారికి 15 రోజుల్లోగా జాబ్ కార్డులు ఇవ్వాలని సూచించారు.

**డెస్క్**

--------------------------------

జంతర్ మంతర్

సీఈసీ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి చేస్తున్న ఆందోళనలో భాగంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో సహా పలువురు ఎంపీలను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సాయంత్రం జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న కూటమి ఎంపీలను ఆందోళన విరమంచుకోవాలని పోలీసులు పలుసార్లు విన్నవించారు. కానీ, ఎంపీలు వెనక్కి తగ్గకుండా నిరసన కొనసాగించడంతో ఈ చర్య తీసుకున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. బలవంతంగా వారిని వాహనాల్లోకి ఎక్కించారు.

**డెస్క్**

------------------------------

**మేళా**

హైదరాబాద్‌లోని అమీర్‌పేట్ కమ్మ సంఘం హాల్ లో నాబార్డ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన

‘గ్రామీణ భారత్ మహోత్సవ్ - తెలంగాణ 2026’ చేనేత, హస్తకళల ప్రదర్శనను తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, దేశంలో 64 లక్షలకు పైగా ఉన్న శిల్పకారులు, నేత కార్మికులలో సుమారు 65 నుండి 70 శాతం మంది మహిళలే ఉండటం గర్వకారణమన్నారు, స్వయం సహాయక సంఘాలు, పీఎం విశ్వకర్మ , ODOP వంటి పథకాల వల్ల గ్రామీణ కళాకారులకు మంచి ప్రోత్సాహం లభిస్తోందని తెలిపారు. నాబార్డ్ సీజీఎం ఉదయ భాస్కర్ మాట్లాడుతూ, అక్టోబర్ 14 వరకు కొనసాగే ఈ ప్రదర్శనలో 22 రాష్ట్రాల నుండి కళాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. ఆర్బీఐ రీజినల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్ మాట్లాడుతూ, అంతరించిపోతున్న సాంప్రదాయ కళలను రక్షించడంలో ఈ మహోత్సవ్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు.

**పీటీసీ - హైదరాబాద్**

---------------------------

**వివేక్**

అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలని కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకానంద కోరారు. మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం వెంకటాపూర్‌లో సుమారు 3 కోట్ల రూపాయలతో 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు.

**పీటీసీ - మంచిర్యాల**

---------------------------

**సేవా జ్యోతి**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీని అభాసుపాలు చేసి, దేశ కీర్తిని దెబ్బతీయాలని కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తోందని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ఆరోపించారు. మోదీ 25 ఏళ్ల ప్రజా సేవను పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా సంకల్ప్

అభియాన్‌లో భాగంగా మహబూబ్‌నగర్ లో నిర్వహించిన సేవా జ్యోతి యాత్రలో ఎంపీ పాల్గొన్నారు.

**పీటీసీ – మహబూబ్ నగర్**

------------------------------

**బాలమాయాదేవి**

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, రాష్ట్ర ఎన్నికల జాబితా పరిశీలకులు, బాల మాయాదేవి ఈరోజు వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.

**పీటీసీ – సిరిసిల్ల**

-------------------------

**వెనుకబడిన తరగతుల కమిషన్**

సామాజిక బహిష్కరణ అనేది మానవ హక్కులపై దాడేనని రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ అన్నారు. గ్రామాభివృద్ధి కమిటీల పేరుతో సాగుతున్న సామాజిక, కుల బహిష్కరణలపై కమిషన్ సభ్యులతో కలిసి నిజామాబాద్ కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు.

**పీటీసీ - నిజామాబాద్**

------------------------------

**సైబర్ నేరాలు**

సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, విద్యార్థులు, యువత సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని రాజన్న సిరిసిల్ల ఎస్పీ మహేష్ బి.గితే సూచించారు. JNTUH కళాశాలలో జరిగిన అవగాహన సదస్సులో ఎస్పీ మాట్లాడుతూ.... నకిలీ లింకులు, పార్ట్ టైమ్ జాబ్స్, లక్కీ డ్రా, లోన్ యాప్స్ పేరుతో జరుగుతున్న మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

-----------------------------

**పోషణ అభియాస్**

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో నిర్వహించిన పోషణ అభియాన్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గూగులోత్ జ్యోతి రమేష్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.

**పీటీసీ - మహబూబాబాద్**

----------------------------

**ఆచార్య దేవోభవ**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో  నిర్వహించిన ఆచార్య దేవోభవ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరై, విద్యారంగంలో విశేష సేవలు అందిస్తున్న ఉత్తమ ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు అవార్డులను ప్రదానం చేశారు.

**పీటీసీ – యాదాద్రి భువనగిరి**

--------------------------------

**ములుగు**

ప్రధాన మంత్రి నరేంద్రమోదీ తన 25 ఏళ్ల పరిపాలన ప్రస్థానం పూర్తి చేసుకున్న సందర్భంగా వికసిత్ భారత్ సంకల్ప్ సభ కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లాలో నిర్వహించిన సేవా జ్యోతి యాత్రలో రాజ్యసభ మాజీ సభ్యులు గరికపాటి మోహన్ రావు, మహబూబాబాద్ మాజీ ఎంపీ సీతారాం నాయక్ పాల్గొన్నారు.

**పీటీసీ - ముగులు**

--------------------------------

**సైబర్ నేరాలు**

ములుగు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ మోసాల నివారణపై రూపొందించిన అవగాహన పోస్టర్‌ను ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆవిష్కరించారు.

**పీటీసీ - ములుగు**

---------------------------------------